# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
## కలెక్టర్ కార్యాలయము, కృష్ణాజిల్లా
## వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాల ప్రకటన

రిఫరెన్స్ నెం. A / 162 / 2020 తేది: -02-2021.

**కృష్ణాజిల్లా లోని వివిధ శాఖలలో వికలాంగులకు రిజర్వు చేయబడిన వివిధ ఉద్యోగాల నియామకపు ప్రకటన 2021.**

**ఈ క్రింది ప్రకటించిన ఖాళీలు అన్నియు పూర్తిగా కృష్ణాజిల్లా స్థానికత కలిగిన వారికి మాత్రమే ఇవ్వబడును.**

1. వికలాంగుల బ్యాక్‌లాగ్ గ్రూప్-IV, క్లాస్-IV మరియు టెక్నికల్ ఉద్యోగాలు పరిమిత నియామకపు కొరకు దిగువ అనుబంధంలో ఇవ్వబడిన నిర్ణీత ప్రొఫార్మాలో ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 15 రోజుల లోగా అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులను సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, కలెక్టరు కార్యాలయపు ఆవరణ, మచిలీపట్నం, కృష్ణాజిల్లాలో దాఖలు చేయవలెను.
2. అభ్యర్థి కనీస వయస్సు తేది: 01-01-2021 నాటికి 18 సం॥లు నిండి ఉండాలి. అలాగే గరిష్ట వయస్సు 52 సం॥లు దాటి ఉండరాదు.
3. G.O.Ms.No.31 Women Development Child Welfare (DW) Department, తేది: 01-12-2009 తదుపరి వచ్చిన G.O.Ms.No.2 Dept. for Women, Children, Differently Abled & Sr. Citizens (Prog.II), తేది: 19-02-2020 ప్రకారం జిల్లా మెడికల్ బోర్డు/సదరం క్యాంపులో జారీ చేయబడిన (శాశ్వత ధృవీకరణ పత్రము) కనీసం 40% వైకల్యముతో ధృవీకరణ పత్రం దరఖాస్తుతో పాటు జతపరచాలి. బధిరులకు పై ఉత్తర్వుల మేరకు ఉద్యోగ రిజర్వేషన్‌కు సూచించిన కనీస అంగవైకల్య అర్హత కలిగి ఉండాలి.
4. ప్రభుత్వము నియమించిన రాష్ట్ర స్థాయి అప్పిలేటు ట్రిబ్యునలు / మెడికల్ బోర్డు వారు ధృవీకరించిన అంగవైకల్య శాతమునే పరిగణలోనికి తీసుకొని నియామకం చేయబడును.
5. అభ్యర్థులు తాము దరఖాస్తుతోపాటు విద్యార్హతలు/పుట్టిన తేది/టెక్నికల్/ఇతర అర్హతలు తెలుపు ధృవపత్రముల ప్రతులను మరియు ఎంప్లాయ్‌మెంట్ కార్డు జిరాక్స్ పూర్తిగా వివరములు కనిపించేలా ప్రతిని తప్పక జతపరచాలి. దరఖాస్తులో దరఖాస్తు దారుని ఫోన్ నెంబర్ తప్పక సూచించవలెను.
6. ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No. 52 LET Dept, dt. 19.04.2012 ప్రకారము ఉద్యోగ ప్రకటన తేదినాటికి అభ్యర్థులు తమ పేరును జిల్లా ఉపాధి కార్యాలయము నందు నమోదు చేసుకొని ఉండవలెను. నమోదు చేసుకోని వారు ధరఖాస్తు చేసిన ఎడల వారికి ఎంప్లాయిమెంటు సీనియారిటి మార్కులు కేటాయించబడవు.
7. దరఖాస్తుతో పాటు ఇటీవలి రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోగ్రాఫ్‌లను జతపరచాలి. ఫోటోగ్రాఫ్ పైన ముందు భాగంలో ఇంకుతో అభ్యర్థి సంతకం చేయాలి. ఒకటి దరఖాస్తుకు అతికించాలి మరొకటి పిన్ చేయాలి.
8. అభ్యర్థులు 4 నుండి 10వ తరగతి వరకు చదివిన పాఠశాలల నుండి స్టడి సర్టిఫికేట్ తీసుకుని జతచేయాలి. ఒకవేళ పాఠశాలలో చదవని పక్షంలో ఆ ఏడు సంవత్సరాల కాలానికి సంబంధించి తత్సంబంధ తహసిల్దారుచే పొందిన ధృవీకరణ పత్రము నిర్ణీత దరఖాస్తులో (ఎనగ్జర్ ఎ) జతచేయాలి.
9. ప్రకటనలో పేర్కొనిన ఉద్యోగములకు సూచించిన విద్యార్హతలకు సంబంధించిన ఉత్తీర్ణత మార్కుల జాబితాను (మెమో) తప్పక జతపరచవలెను. అలా జత చేయని పక్షములో దరఖాస్తును తిరస్కరించబడును.
10. ఇది వరకే ప్రభుత్వ ఉద్యోగులైన అభ్యర్థులు ఈ ప్రకటననుసరించి దరఖాస్తు చేసుకొనదలిచినచో వారి పై అధికారి యొక్క అనుమతి పత్రముతో మాత్రమే దరఖాస్తు చేసుకొనవలెను. లేని యెడల దరఖాస్తు తిరస్కరించబడును.
11. ఏ కేటాగిరికి కేటాయించిన పోస్టులకు ఆ కేటాగిరికి చెందిన అంగవైకల్యము కల అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయవలెను. ఉదా.. అంధులకు కేటాయించిన పోస్టులను అంధులు మాత్రమే దరఖాస్తు చేయవలెను. ఇతర అంగవైకల్యము కలవారు దరఖాస్తు చేయరాదు. చేసిన యెడల దరఖాస్తు తిరస్కరించబడును.

**పైన పేర్కొన్న ధృవపత్రాలు జతచేయని యెడల దరఖాస్తులు తిరస్కరించబడును.**

12. అభ్యర్థులు తమ అర్హతలను బట్టి ప్రతి ఉద్యోగమునకు విడివిడిగా దరఖాస్తు చేయవలసి ఉంటుంది. లేనిచో అభ్యర్థి మొదట సూచించిన ఉద్యోగమునకు మాత్రమే అట్టి దరఖాస్తును పరిశీలించబడుతుంది.
13. పూర్తిచేసిన దరఖాస్తులు సీల్డ్ కవర్‌లో ఉంచి ఏ ఉద్యోగానికి దరఖాస్తు చేస్తున్నారో కవర్‌పై స్పష్టంగా వ్రాసి జిల్లా కలెక్టర్, కృష్ణాజిల్లా గారి పేరున రిజిష్టర్ పోస్టు ద్వారా లేదా నేరుగా గాని నిర్ణీత తేదీలోగా సమర్పించవలెను. నిర్ణీత తేది తర్వాత చేరిన దరఖాస్తులు స్వీకరించబడవు.
14. అర్హత లేని మరియు అసంపూర్తి ధరఖాస్తులు తిరస్కరించబడును మరియు ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.
15. అంధులు మరియు బధిరులు వారికొరకై నడుపబడుచున్న ప్రత్యేక పాఠశాలలో చదివినట్లైతే వారియొక్క తల్లిదండ్రుల నివాస ప్రాంతాన్ని వారి స్థానిక ప్రాంతంగా గుర్తిస్తారు. అందుకు సంభందించి తల్లి దండ్రుల నివాస ధృవీకరణ పత్రము అందజేయవలెను.
16. పోస్టుల ఖాళీల వివరములు ఈ దిగువ ఇవ్వబడినవి సందర్భాన్ని బట్టి ఈ ప్రకటనలోని ఉద్యోగాల సంఖ్య పెరగవచ్చు లేక తగ్గవచ్చు లేదా పూర్తిగా ప్రకటన రద్దు చేయు అధికారము జిల్లా కలెక్టరు వారికి కలదు.
17. జతచేయవలసిన పత్రములు తప్పనిసరిగా దరఖాస్తుతోపాటు జతచేయవలెను. జతచేయవలసిన పత్రములు దరఖాస్తు చేసిన పిమ్మట పంపినట్లయితే వాటిని పరిగణలోనికి తీసుకొనబడవు.

ఎ) గ్రూప్-IV ఉద్యోగ ఖాళీల వివరాలు.

| క్రమ సంఖ్య | ఉద్యోగము పేరు | ఖాళీల సంఖ్య | కేటగిరి | | | | అర్హతలు |
|---|---|---|---|---|---|---|---|
| | | | అంధులు | బధిరులు | శారీరక వికలాంగులు | AT, SLD, ML, ID, MD | |
| 1 | జూనియర్ అసిస్టెంట్ | 13 | 2 (జ) 4 (స్త్రీ) | 4 (జ) | 2 (జ) | 1 (జ) | ఏదేని గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము నుండి డిగ్రీ ఉత్తీర్ణత మరియు కంప్యూటర్ పరిజ్ఞానము యం.యస్. ఆఫీస్‌లో కల్గి ఉండాలి |
| 2 | టైపిస్ట్ | 2 | 1 (స్త్రీ) | 1 (జ) | -- | -- | ఏదేని గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము నుండి డిగ్రీ ఉత్తీర్ణత, తెలుగు మరియు ఇంగ్లీషు టైప్ రైటింగ్ హైయ్యర్‌లో ఉత్తీర్ణత మరియు కంప్యూటర్ పరిజ్ఞానము యం.యస్. ఆఫీస్ కల్గి ఉండాలి. |
| 3 | షరాఫ్ | 1 | 1 (స్త్రీ) | -- | -- | -- | పదవ తరగతి ఉత్తీర్ణత పొందిఉండాలి |
| | | **10(జ) 6 (స్త్రీ)** | **2 (జ) 6 (స్త్రీ)** | **5 (జ)** | **2 (జ)** | **1 (జ)** | |

గ్రూప్-IV రిక్రూట్‌మెంట్ విధానము: G.O.Ms.No.133, 135 GA (SER-B) Dept. తేది: 12-05-2014 ప్రకారము డిగ్రీలోని మార్కుల మెరిట్ ప్రకారము మరియు సర్విస్ కమీషన్/డి.యస్.సి. చే నిర్వహించబడు ఆఫీస్ ఆటోమేషన్ మరియు కంప్యూటర్ వినియోగము పై పరీక్ష నిర్వహించబడును. ఆయా పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి మెరిట్ ప్రకారము జూనియర్ అసిస్టెంట్ / టైపిస్ట్ నియామకాలు జరుగుతాయి. G.O.Ms.No.74, GA (SER-A) Dept. తేది: 14-02-2007 ప్రకారము వివిధ వైకల్యాలతో వికలాంగులైనవారి కోసం గ్రూప్-IV సర్వీసులలో బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేయడానికి DSC చే అనుసరించబడే రిక్రూట్‌మెంట్ ప్రక్రియ విధానంలో వ్రాత పరీక్షలు మరియు మౌఖిక ఇంటర్వ్యూలు రద్దు చేయబడినాయి.

**గమనిక: AT - Autism, SLD - Specific Learning Disability, MI - Mental Illness, ID - Intellectual Disability, MD - Multiple Disability.**

బి) గ్రూప్-IV కాని టెక్నికల్ ఉద్యోగ ఖాళీల వివరాలు.

| క్రమ సంఖ్య | ఉద్యోగము పేరు | ఖాళీల సంఖ్య | కేటగిరి | | | అర్హతలు |
|---|---|---|---|---|---|---|
| | | | అంధులు | బధిరులు | శారీరక వికలాంగులు | |
| 1 | హెల్త్ అసిస్టెంట్ | 2 | -- | -- | 2 (జ) | ఇంటర్మీడియట్ మరియు రాష్ట్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వముచే గుర్తింపు పొందిన సంస్థ నుండి మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ లేక శానిటరీ ఇన్స్‌పెక్టర్ కోర్సు నందు ఉత్తీర్ణత మరియు రాష్ట్ర పారామెడికల్ బోర్డు నందు ప్రకటన తేదినాటికి నమోదు / నవీకరణము చేసుకొనియుండవలెను. |
| 2 | మెటర్నిటి అసిస్టెంట్ | 1 | -- | -- | 1 (జ) | ఇంటర్మీడియట్‌లో బై.పి.సి. మరియు రాష్ట్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వముచే గుర్తింపు పొందిన సంస్థ నుండి మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ కోర్సు నందు ఉత్తీర్ణత |
| 3 | లాబ్ అటెండెంట్ | 1 | -- | -- | 1 (జ) | ఎస్.ఎస్.సి. మరియు మరియు రాష్ట్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వముచే గుర్తింపు పొందిన సంస్థ నుండి మెడికల్ లాబ్ టెక్నిషియన్ కోర్సు నందు ఉత్తీర్ణత |
| 4 | వెటర్నరి అసిస్టెంట్ | 1 | -- | 1 (జ) | -- | రాష్ట్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వముచే గుర్తింపు పొందిన సంస్థ 2 సం॥ ఇంటర్మీడియట్ (ఒకేషనల్) డైయిరీ మరియూ పౌల్ట్రీ సైన్సు / మల్టీపర్పస్ వెటర్నరీ అసిస్టెంటు కోర్సు (లేదా) యానిమల్ హస్బెండరీ పాలిటెక్నిక్ 2 సం॥ డిప్లోమా చేసియుండాలి. |
| 5 | ఫిట్టర్ బెడ్ ఆపరేటర్ | 1 | 1 (స్త్రీ) | -- | -- | 8 వ తరగతి నందు ఉత్తీర్ణత మరియు ఐ.టి.ఐ ఫిట్టర్ టెక్నికల్ సర్టిఫికేటు కలిగియుండాలి. |
| | **మొత్తము** | **5 (జ) 1 (స్త్రీ)** | **1 (స్త్రీ)** | **1 (జ)** | **4 (జ)** | |

గ్రూప్-IV కాని టెక్నికల్ ఉద్యోగాల రిక్రూట్‌మెంట్ విధానము: అకడమిక్ విద్యార్హతలో సాధించిన మార్కులను మరియు టెక్నికల్ విద్యార్హతలో సాధించిన మార్కులను పరిగణలోనికి తీసుకొని మాత్రమే మెరిట్ నిర్ణయించబడును.

**క్లాస్ – 4 ఉద్యోగములు :**

| క్రమ సంఖ్య | ఉద్యోగము పేరు | ఖాళీల సంఖ్య | కేటగిరి | | | | అర్హతలు |
|---|---|---|---|---|---|---|---|
| | | | అంధులు | బధిరులు | శారీరక వికలాంగులు | AT, SLD, ML, ID, MD | |
| 1 | ఆఫీసు సబార్డినేటు | 12 | 2 (స్త్రీ) | 4 (జ) | 3 (జ)<br>1 (స్త్రీ) | 2 (జ) | 7వ తరగతి ఉత్తీర్ణత పొందియుండాలి |
| 2 | సానిటరీ మేస్త్రీ | 2 | -- | -- | 1 (జ) | 1 (జ) | 7వ తరగతి ఉత్తీర్ణత పొందియుండాలి |
| 3 | మెసెంజర్ | 1 | 1 (స్త్రీ) | -- | -- | -- | 7వ తరగతి ఉత్తీర్ణత పొందియుండాలి |
| 4 | వాచ్‌మెన్ | 1 | 1 (స్త్రీ) | -- | -- | -- | 5వ తరగతి ఉత్తీర్ణత పొందియుండాలి |
| 5 | గార్డెనర్ | 1 | -- | 1 (స్త్రీ) | -- | -- | చదువుట మరియు వ్రాయుట |
| 6 | కామాటి | 2 | 1 (జ) | -- | 1 (జ) | -- | చదువుట మరియు వ్రాయుట |
| | **మొత్తము** | **13 (జ)<br>6 (స్త్రీ)** | **1 (జ)<br>4 (స్త్రీ)** | **4 (జ)<br>1 (స్త్రీ)** | **5 (జ)<br>1 (స్త్రీ)** | **3 (జ)** | |

**క్లాస్ – 4 ఉద్యోగ నియామక విధానం** : అభ్యర్థుల వయస్సు, అంగవైకల్యం మరియు ఎంప్లాయిమెంటు సీనియారిటికి మార్కులు కేటాయిస్తు మెరిట్ నిర్ణయించబడును మరియు నియామకం పూర్తిగా మెరిట్ ప్రకారము జరుగును.

**గమనిక: AT - Autism, SLD - Specific Learning Disability, MI - Mental Illness, ID - Intellectual Disability, MD - Multiple Disability.**

పూర్తి ప్రకటన, నిబంధనలు క్షుణంగా చదివి, జతచేయు పత్రములు, నమూనా ధరఖాస్తు ఫారముకి జతచేసి పూర్తి చేసిన ధరఖాస్తు ఫారమును ప్రకటన వెలువడిన తేది నుండి 15 పనిదినములోగా లోగా సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిబావంతుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, కలెక్టరు కార్యాలయము ఆవరణ, మచిలీపట్నం కృష్ణాజిల్లా వారి కార్యాలయమునకు సమర్పించవలెయును. నమూనా దరఖాస్తు ఫారము, ప్రకటన పూర్తి వివరములు జతచేయు పత్రములు మరియు (ఎనెగ్జెర్–ఎ)కొరకు https// krishna.ap.gov.in ని దర్శించి వివరములు పొందగలరు.

**(ఎ.ఎం.డి. ఇంతియాజ్, ఐ.ఎ.ఎస్)**

జిల్లా కలెక్టర్, కృష్ణాజిల్లా.

Signed by A.md.imtiaz
Date: 27-02-2021 11:29:02
Reason: Approved